# సువార్తికుడు పెద్దల బాంధవ్యాలు

అనేక సంవత్సరాలుగా ఒక స్థానిక సంఘంతో పని చేసిన సువార్తికుడు యిటీవల ఆ స్థానిక సంఘ పెద్దలలో ఒకనిగాను సేవకుడుగాను నియమింపబడ్డాడు. సువార్తికుల సహవాస భోజనంలో, తక్కిన సువార్తికులు అతనికి అభినందనలు తెలిపారు. అతడు లేచి అభినందనలను స్వీకరిస్తూ యిలా అన్నాడు: "నేను ఒక వారం రోజుల పాటే పెద్దగా ఉన్నాను, ఇప్పటికే నేను సువార్తికులను ద్వేషిస్తున్నాను!"

అతడు తమాషాగా వ్యక్తపరచిన ఆ స్వభావమే వాస్తవానికి పెద్దలు కలిగియుండే స్వభావం. కొన్ని సార్లు అలాటి ఫీలింగ్స్ ఒకరి యెడల మరొకరు కలిగియుంటారు. పెద్దలచే అన్యాయం చేయబడినట్టు భావించే సేవకులు పెద్దలను గూర్చి మంచిగా చెప్పేది ఏదీ ఉండదు. పరస్పరం నమ్మికలేని, యిష్టములేని ఈ స్థితినుండి, అంటే సువార్తికుడు, పెద్దల పరస్పర బాంధవ్యం భంగమైన దానినుండి స్థానిక సంఘముల యొక్క అనేక సమస్యలు ఉద్భవిస్తాయి.

సువార్తికులు, పెద్దలు తమ పరస్పర బాంధవ్యాలను మెరుగుపరచుకొన్నట్టయితే, ఈ సమస్యలను అరికట్టవచ్చునేదే ఈపాఠం యొక్క ఉద్దేశం. దీన్ని వారు ఎలా చేయగలరు? దీనికి మూడు అంచలు అవసరం.

### క్రీస్తువంటి స్వభావాన్ని పెంచుకొనడం

*సంఘ నాయకులందరు క్రీస్తువంటి స్వభావాన్ని పెంచుకోవలసియుంది.* దీనికి అర్థమేమంటే, వారు సేవకులుగా తమ్మును తాము చూచుకొంటారేగాని, వ్యక్తిగతమైన అధికారానికి, బలానికి, మహిమకు తాపత్రయపడరు. "మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడైయుండవలెను" అని ప్రభువైన యేసు చెప్పిన మాటలను వారు జ్ఞప్తికి తెచ్చుకుంటారు (మత్తయి 20:26) మరియు ఆయన తన శిష్యుల పాదములు కడిగి మీరును అలాగు చేయవలెననిన ప్రభువు మాటలు వారి యెదుట ఉంచుకుంటారు (యోహాను 13:13-17). అన్నిటికంటే మిన్నగా, దాసుని యొక్క స్వభావము, గర్వం వలన రేపబడి

పెద్దలు సువార్తికులనే వారి మధ్య ఉండవలసిన బాంధవ్యాన్ని లయపరచేలా భయపెట్టే తుఫానులను నిమ్మళింపజేస్తుంది.

సంఘం కొరకు తన ప్రాణము పెట్టునంతగా ప్రేమించిన ప్రభువువలె (ఎఫెసీ. 5:25), క్రీస్తును పోలిన పెద్దలు సువార్తికులు తమ వ్యక్తిగతమైన మేలుకంటే సంఘము యొక్క క్షేమాన్ని ముందు నిలుపుకుంటారు. ఇది, తిరిగివచ్చి, తమ వ్యక్తిగతమైన ఫీలింగ్సు కంటే ఎక్కువ ప్రధానంగా యావత్తు సంఘాన్ని గుర్తించేలా వారిని నడిపిస్తుంది.

ఈ సందర్భంలో, తమకు అప్పగింపబడిన "పనులు" దేవునిచే ప్రసాదింపబడ్డవేనని – కేవలం ఒక్క స్థలంలోనే నిలిచి వారు ఆ పనిని నెరవేర్చనవసరం లేదని – సువార్తికులేమి, పెద్దలేమి గుర్తించవలసి యుంటారు. అందువలన, ఒక పెద్దకు నడిపించగల తలాంతు ఉంటే, దానిని అతడు ఉపయోగించవలసినవాడైయుంటాడు. అయితే, ఒక స్థానిక సంఘం అతనిచే నడిపింపబడడానికి యిష్టపడనప్పుడు, అతడు దానినే నడిపించాలని నిర్బంధ పరచకూడదు. ప్రసంగీకునికి సువార్తికుడుగా ఉండే తలాంతు నిజంగా ఉందనుకో– తాను అక్కడ ప్రసంగించడం వలన ఏ సమస్యలు ఏర్పడినప్పటికిని, ఆ ఫలాని స్థానిక సంఘంలోనే అతడు ప్రసంగీకుడుగా ఉండాలని దాని భావం కాదు. అతడు మరో స్థలానికి వెళ్లవచ్చు. ఈ రెండు సందర్భాలలోను, వాటిని అధికమించే ప్రశ్నేమంటే: స్థానిక సంఘానికి మేలైనదేది?

## పెద్దలకు సువార్తికులకు మధ్య బాంధవ్యాన్ని గ్రహించుట

*వారిమధ్య ఆదర్శమైన బాంధవ్యం ఏమైయుంటుందో పెద్దలు, సువార్తికులు తీర్మానించుకో వచ్చు. అప్పుడు వారు ఆదర్శాన్ని అనుసరించేలా కృషిచేయాలి.*

సంఘంలోని ప్రతి పెద్దకు తాను చేయవలసిన పనియుంటుంది. పెద్దలకు, పెద్దలుగా (ఎక్కువ అనుభవం గల మనుష్యులుగా) కాపరులుగా (పాష్టర్సుగా), మరియు బిషప్సుగా (పైవిచారణ చేయువారుగా) సంఘాన్ని నడిపించే బాధ్యత కలిగి యున్నారు. వారు మాదిరిని బట్టి, ఉపదేశాన్ని బట్టి, సమ్మతింపజేయడాన్ని బట్టి మాత్రమే నడిపించాలి గాని, మందకు "ప్రభులైయున్నట్టు" కాదు సుమీ. సువార్తికులైతే సంఘానికి లోపటను వెలుపటను ఉన్నవారికి దేవుని వాక్యాన్ని బోధించ బాధ్యతగలవారై యున్నారు. సువార్తికులు సువార్త చేయడంలో తమ కాలాన్ని గడుపుతూ ఉండాలి. పెద్దలు, సువార్తికులు చేసేపనులు రెండును ప్రాముఖ్యమైనవే. వీరిలో ఎవరు లేకపోయినా అది ప్రభువు కోరుకొనిన సంఘమై యుండడం కష్టం.

స్థానిక సంఘంలో ఆదర్శంగా, వారి బాంధవ్యాన్ని సువార్తికుడు, పెద్దలు ఎలా చూచు కొంటారు? పెద్దలు పనికి నియమించుకునే వారుగాను సువార్తికుడు పనికి నియమింపబడిన వాడుగాను ఉంటారా? యజమానులు సేవకుడు అనే బాంధవ్యాన్ని కలిగియున్నట్టు వారు చూచుకోగలరా? జవాబు "లేదు" అనేదే. సంఘానికి ఎవరు బోధించాలనే నిర్ణయం చేయవలసిన బాధ్యత, అటు సంఘంపట్లను, యిటు దేవుని పక్షంగాను, పెద్దలదే అయినా, అందునుబట్టి – సువార్తికునికి జీతం ఎంతయివ్వాలి, అతడు ఏమేమి చేయాలి, అతడు తన బాధ్యతలను నెరవేర్చుతున్నాడా లేదా, అని వివరించవలసిన బాధ్యత పెద్దలకున్నా, పెద్దలు యజమానులు గాను, సువార్తికుడు కేవలం వారిచే నియమింపబడిన ఉద్యోగిగాను చూడడం తప్పు మరోవైపు,

సువార్తికుడు సహితం స్వతంత్రుడుగా గాని, లేక పెద్దలపై తనకు అధికారమున్నట్టు, వారికంటే అతడు అధికుడైయున్నట్టు వ్యవహరించడం దోషమౌతుంది గనుక అతడు అలా చేయకూడదు.

పెద్దలును సువార్తికుడును జతపనివారుగాను, "దేవునితో జతపనివారుగాను" (2 కొరింథీ. 6:1; KJV) ఒకే గురియొద్దకు పనిని జరిగించే వారైయుండి వ్యత్యాసమైన పరిధులలో బాధ్యతగలవారైనట్టు వారు కలిసిపోవాలి. వారి ఉద్దేశము కలిసి పనిచేసేదై యుండాలి; సంఘంయొక్క క్షేమాభివృద్ధి కొరకు ఒకరికొకరు సహకారులైయుండాలి.

## సంఘర్షణలను పరిష్కరించడం, లేదా అవి రాకుండా చూచుకొనడం

*సంఘర్షణలు కలిగే అవకాశమున్న స్థలాలు ఏవో ముందుగానే అటు పెద్దలు, యిటు సువార్తికుడు గుర్తించి, వాటిని రాకుండా చూడాలి లేదా వస్తే వాటిని పరిష్కరించుకోవాలి.* సంఘర్షణలకు అవకామున్న ప్రాంతాలను గూర్చి ఆలోచింపవలసిన అవసరముంది.[1]

### సిద్ధాంతపరమైన అనంగీకారములు

*సమస్య:* కొన్ని సార్లు సిద్ధాంతానికి సంబంధించిన విషయాలలో పెద్దలును సువార్తికుడును ఏకీభావం లేకుండ ఉంటారు, లేదా ఒక లేఖనభాగాన్ని ఎలా అర్థం చేసికోవాలో అనే దాని మీద అభిప్రాయ భేదం కలిగియుంటారు. అలాటిది సంభవించినప్పుడు, సహజంగానే యిబ్బంది ఏర్పడుతుంది.

*పరిష్కారం:* సాధ్యమైనంతవరకు, సువార్తికుడు వారి భావాన్ని అంగీకరించకముందు అటుపెద్దలు, యిటు సువార్తికుడు – ఒకరి దృక్పథాన్ని మరొకరు అర్థం చేసికొనడానికి ప్రయత్నించాలి. మూలాధారమైనవాటి మీద వారు ఏకీభవించనట్టయితే, వారి భావాన్ని సువార్తికుడు అంగీకరింపకూడదు.

సువార్తికుడు అక్కడే ఉండగా తీవ్రంగా సిద్ధాంతపరమైన లేదా భావాలకు సంబంధించిన వివాదాలు ఏర్పడితే, ఏమౌతుంది? (1) తాను నమ్మినదాని విషయంలో సువార్తికుడు పెద్దలను మోసగించినట్టయితే, అతన్ని వెళ్లిపొమ్మని చెప్పాలి. (2) సువార్తికుడు తన మనస్సు మార్చుకొన్నట్టయితే, లేదా ఆ అంశాన్ని యికను ఎత్తనట్టయితే, "సిద్ధాంతపరమైన సమస్యలు" అనే పాఠంలో యివ్వబడిన సలహాలను యిక్కడ వర్తింపజేయవచ్చు. (3) ప్రాముఖ్యమైన విషయాలమీద విడిపోకుండ సంఘాన్ని నిలిపే మార్గమే లేనప్పుడు, సువార్తికుడే వెళ్లిపోవలసి యుండవచ్చు. ఏ ఒక్క వ్యక్తి యొక్క హక్కును రుజువు చేసికొనేదానికంటెను ప్రభువు సంఘముయొక్క శాంతి, దాని పురోభివృద్ధియే అతి ప్రాముఖ్యమైయుంటుంది.

### పాత్రలు వహించడంలోని తారుమారు

*సమస్య:* సాధారణంగా, ఆయా సంఘనాయకులు – పెద్దలు, పరిచారకులు, సువార్తికులు – ఏయే పాత్రలను నిర్వహించాలనే విషయంలో తరచుగా తారుమారులు జరుగుతూ ఉంటాయి.

ప్రత్యేకించి, స్థానిక సంఘంలో సువార్తికుని యొక్క బాధ్యతలేమి, అతడు తన సమయాన్ని ఎలాగడపాలి అనేవిషయం మీద పెద్దలు అంగీకరించనప్పుడు సమస్యలు ఏర్పడతాయి.

*పరిష్కారం:* మొదటిగా, నిరోధించడమే ప్రాముఖ్యం! సువార్తికుడు ఒక స్థానిక సంఘంతో పని ప్రారంభించకముందే తేటగా అర్థంచేసికొన్న ఎగ్రిమెంటు చేసికొంటే సమస్య తరచుగా పరిష్కారమౌతుంది. సువార్తికుడు ఏమిచేయాలో అనే దానిమీద అటు పెద్దలు యిటు సువార్తికుడు ఏకీభావానికి వచ్చారనుకో, ఈ ఎగ్రిమెంటును వ్రాతరూపంలో పెట్టి సంతకాలు చేయాలి. కాలం గడిచేకొద్ది ఏవైనా మార్పులు జరిగితే, ఒరిజినల్ డాక్యుమెంటు మీదనే ఆ మార్పులు చేయాలి.

రెండవది అటు యిటు సమాచారపు అందింపు ప్రాముఖ్యం! ఎదురుచూడనిది ఏదైనా తల ఎత్తినట్టయితే, (ఒరిజినల్ ఎగ్రిమెంటులేనిది) లేదా ఒరిజినల్ ఎగ్రిమెంటు పని చేయనట్టయితే, పరిస్థితులను గూర్చి సువార్తికుడును పెద్దలును సజావుగా మాట్లాడుకోవాలి. వారి మధ్య సమాచారపు అందింపు అనే తీగెలు సజీవంగా ఉండాలి.

## సువార్తికుని అసంతృప్తి

*సమస్య:* పెద్దలచేతగాని, లేదా స్థానిక సంఘం చేతగాని చులకనగా చూడబడుతున్నట్టు సువార్తికులు తరచుగా భావిస్తూఉంటారు. సువార్తికుడు అక్కడ నుండి వెళ్లిపోవడానికి యిది దోహదం చేయవచ్చు. మన సహోదరత్వంలో (రెండు లేదా మూడు సంవత్సరాల లోపు) సువార్తికుడు ఒక స్థానిక సంఘంలో నిలవడమనేది మినహాయింపు కాక, అది పరిపాటి అయ్యింది. సువార్తికుడు ఒక స్థలంలో ఎక్కువ కాలం నిలిచియున్నట్టయితే సంఘం అభివృద్ధి చెందే అవకాశముందని నిపుణులు అంటున్నారు.

*పరిష్కారం:* ఈ సమస్య పరిష్కారానికి  పెద్దలు, సువార్తికులు ఏదో ఒకటి చేయవచ్చు. సువార్తికుడు కనీసం ఈ క్రింది వాటిని జరిగించవచ్చు:

(1) తాను ఎదురు చూచేవి ఎంతవరకు సబబుగా ఉన్నాయో సువార్తికుడు వెలకట్టాలి. సువార్తికునికి మంచి జీవనమే ఉంటుంది అయితే ఎల్లప్పుడు ఎక్కువ కావాలని కోరే “spoiled brats” కన్పిస్తాడు.[2] సమస్యలులేని పరిపూర్ణమైన స్థానిక సంఘాలు లేవని వారు గుర్తెరగాలి. (పరిపూర్ణమైన స్థానిక సంఘం లేనప్పటికి, దాని సభ్యులు మాత్రం పరిపూర్ణుడైన సువార్తికుని కొరకు కనిపెడుతూ ఉంటారు).

(2) ప్రీచింగ్ పట్ల తన ఉద్దేశాలు, తన స్వభావం (తత్వం) ఏమైయున్నదో సువార్తికుడు తన్నుతాను కూడా అడుగుకోగలడు. ప్రతి చిన్న విషయానికి అతడు ఫిర్యాదు చేసినట్టయితే, తాను ఆమోసుతోను, పౌలుతోను ఎలా పోల్చుకొనగలడు?

(3) న్యాయ సమ్మతమైన ఫిర్యాదులుగాని లేక తీర్చబడని అవసరతలుగాని నిజంగా సువార్తికునికి ఉన్నట్టయితే, తనలో అసంతృప్తిని పెంచుకొనేదానికంటే, ఆ ఫిర్యాదులను లేక అవసరతలను అతడు పెద్దలకు చెప్పుకోవాలి. తాను ఎందుకు వెళ్లిపోతున్నాడో ఎరుగని పెద్దలను ఆశ్చర్యంలో ముంచి, “తనకు ఎక్కువ డబ్బువచ్చే” మరో ఉద్యోగాన్ని చూచుకొని వెళ్లేదానికంటే, తన కున్న అవసరతలేమో పెద్దలకు విన్నవించుకొనడం బహుమంచిది.

పెద్దలు వారి భాగం కూడా చేయాలి. ఈ క్రింది సలహాలు పెద్దలకు ప్రాముఖ్యం:

(1) సువార్తికుని తగినట్టు అమర్చబడేలా పెద్దలు చూడాలి, దానికి మంచి జీతం అవసరం. తాను వెనుకాడుతున్నప్పుడు, లేదా తనకుతాను ఎలాచూచుకోవాలో ఎరుగనప్పుడు, పెద్దలే, అతనికొరకు తగినట్టు ఏర్పాటు చేయాలి.

(2) (ఫుల్ టైమ్) సువార్తికుని యొక్క భౌతికమైన యోగక్షేమాలు తమ అదుపులో ఉన్న సంగతిని పెద్దలు గ్రహించాలి! అతనికి జీతం పెంచాలనేదికూడా వారు చేయవలసిన యోచనయై యుంటుంది; అది అతనికి చావు బ్రతుకుల సమస్య అన్నట్టు ఉండవచ్చు!

## పెద్దల అసంతృప్తి

*సమస్య:* కొన్నిసార్లు సువార్తికునిచే చిన్నచూపు చూడబడినట్టు పెద్దలే భావిస్తూ ఉంటారు. తమకు కావలసిన ఒక మంచి సువార్తికుని తెచ్చుకొని, అతనికి మంచి జీతం యిచ్చి అనేక సంవత్సరాలు అతన్ని ఉంచుకొంటారు. తమ మిగిలిన జీవితకాలమంతా అక్కడే నిలిచిపోతానని అతడు మాట్లాడియుండవచ్చు. అయినా, ఒక పెద్ద స్థానిక సంఘానికి వెళ్లే తొలి అవకాశం అతనికి లభించింది – అతడు వెళ్లుతున్నాడు, గనుక పెద్దలు తిరిగి క్రొత్త ఏర్పాటు చేసికొనడానికిగాను కావలసిన తతంగమంతా చేయవలసి వస్తుంది. తమ్మును విడిచి వెళ్లిన సువార్తికుని విషయంలో బాధపడుతూ, "గొప్ప వాటిని అందుకొనడానికి" వారిని అందించే మెట్లుగా అతడు వారిని "ఉపయోగించుకొన్నట్టు" వారు తలంచుతారు. తమ్మును గాని, తన విశ్వాసాన్ని గాని సువార్తికులు వేరుగాచెప్పి, వారు చేసికొన్న ఎగ్రిమెంటు ప్రకారం ఉండక పోవచ్చు (వారు సోమరులుగా ఉండవచ్చు), పెద్దల అనుమతి ఎరుకలేకుండగనే వారు సంఘానికి కొన్ని పనులను అప్పగింపవచ్చు, లేదా అన్యాయంగా పెద్దలను విమర్శించవచ్చు.

*పరిష్కారం:* ఈ సమస్య పరిష్కారానికి, పెద్దలు ఈ క్రింది సలహాలను అనుసరించ వచ్చు. (1) సువార్తికుడు సోమరివాడుగా లేకుండచూడాలి. మొదటిగా, మంచి ప్రీచర్‌ను తెచ్చుకొనడానికి పెద్దలు కృషిచేయాలి అలా చేయాలంటే, తాను గతంలో ఏ స్థానిక సంఘంతో పనిచేశాడో అతని విషయం ఆ పెద్దలను విచారించవచ్చు. అతనిని గూర్చి యితరులవద్ద రిఫరెన్సు తెమ్మనవచ్చు. (2) ఆయా సమయాల్లో క్రమంగా వారితో మాట్లాడేలా పెద్దలు సువార్తికుని ప్రోత్సహించవచ్చు (3) సువార్తికుని అతని కుటుంబాన్ని సంతోషంగా ఉంచడానికి ప్రయత్నించాలి. అదే సమయంలో, అతడు వెళ్లిపోవడానికి తీర్మానించుకున్న మీదట అతన్ని నిలపడానికి బలవంతం చేసే వీలుండదు.

## ఉత్తర ప్రత్యుత్తరాల విఫలం

*సమస్య:* పెద్దలు, సువార్తికులు అనేవారిమధ్య వచ్చే అనేక సమస్యలు తల ఎత్తే అవకాశముండగా, వారి మధ్య వచ్చే సమస్యలకు అడుగు భాగాన ఉత్తర ప్రత్యుత్తరాలు తెగిపోవడమే తరచుగా సంభవిస్తుంది. వారి సంబంధాలకు సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరాలు లేకపోవడం పలువిధాలుగా సంభవించవచ్చు. (1) ఆరంభంలో సమాచారాలు అందించు కొనడం సువార్తికుడు, పెద్దలు మధ్య చూచినంత లేకపోవచ్చు; యిరు పక్షాల్లో ఎదురు చూపులు తేటగా లేకుండాపోవచ్చు. (అంటే ఎవరు ఏమి ఎదురు చూస్తున్నారనేవి తేటగా లేకపోవచ్చు.)

(2) తదనంతరం, మాట్లాడుకొనడం అనేది వారి మధ్య బహు తక్కువైయుండవచ్చు. వారు అరుదుగా కలిసికోవచ్చు లేక కలిసియుండవచ్చు. (3) వారిలో ప్రతిఒక్కరు మరొకరిని అర్థం చేసికొనడం కష్టమైయుండవచ్చు. మాట్లాడుకొనడం ఎక్కువగా ఉంది అనుకున్నప్పుడు సహితం, అది ఫలభరితమయ్యిందిగా ఉండకపోవచ్చు. పెద్దలు ఎలాగో అలాగే సువార్తికులు కూడా విషయాలను వ్యత్యాసంగా అర్థం చేసికొంటున్నారు, (ఎందుకంటే) వారు వెవ్వేరైన స్థలాలనుండి "వచ్చారు," వారికి వెవ్వేరైన దృక్పథాలున్నాయి, పైగా సువార్తికుడు యౌవ్వనస్థుడైయున్నాడు.

*పరిష్కారం:* ఈ సమస్యలకు పలువిధములైన పరిష్కారాలున్నాయి:

సువార్తికుడు పెద్దలు అనే వారి మధ్య ఉండవలసిన సంబంధాలు, బాధ్యతలు అనేవాటిని గూర్చి తేటైన గ్రహింపుకు వారు చేరుకోవాలి – రాతరూపంలో వారు దాన్ని పెట్టడం కోరదగింది. ప్రత్యేక ఆధిక్యతలు అనే వాటికి సంబంధించిన ప్రశ్నలను గూర్చి, అంటే, సువార్తికుడు సెలవుదినాలు ఎప్పుడు తీసికోవచ్చు, స్థానికంగా ఉన్న కాలేజీలో అతడు క్లాసులు తీసికోవచ్చా లేదా, అనే విషయాలను వెలుపలికి తీసికొనివచ్చి, సువార్తికుడు తన పనిని ప్రారంభించక ముందే అతని ఎదుట ధారాళంగా చర్చించవచ్చు.

తరచు సందర్భాలలో పెద్దలు, సువార్తికుడు ఏకంగా కలిసి ఏర్పాటు సమయాల్లో నేమి, మామూలు సమయాల్లో నేమి ప్రభువు పని విషయమై మాట్లాడుకోవాలి. వారు అలా మాట్లాడుకొనడంలో తమ అభిప్రాయాలను వ్యక్తపరచుకునే సంపూర్ణ స్వాతంత్ర్యం కలిగియుండాలి.

(ప్రసంగీకులుగాను శ్రోతలుగాను) పెద్దలును సువార్తికుడును ఒకరి మాటలు మరొకరు వినడానికి నిష్కపటమైనట్టియు, తీర్మానంతో కూడినట్టియు ప్రయత్నం జరగాలి. సువార్తికుడు కుర్రవాడు, తాత్కాలికంగా ఉండేవాడు, జీతానికి కుదుర్చుకొన్నవాడు గనుక ప్రత్యేకించి, సమానుడుగా వారు అతనితో మాట్లాడలేరు. మరోవైపు, పెద్దలను తనను వేరుచేసే ఖాళీని కలుపవలసిన బాధ్యత సువార్తికునిపైన ఉన్నట్టు అతడు గుర్తించాలి.

## వ్యక్తిత్వపు సమస్యలు

*సమస్య:* కొన్ని సార్లు సువార్తికుడు, పెద్దలు సర్దుకొని పోలేక పోతారు. అలాటి సమస్యలకు కారణాలేమి?

పెద్దలుగాను, సువార్తికులుగాను పని చేసేవారిలో ఉన్న బలహీనతలు, లేక లోపాలు ఉన్నందున కొన్ని సమస్యలు ఊరకయే ఉద్భవిస్తాయి. ప్రతి సంఘనాయకుడు, సిద్ధాంత పరంగా, నూటికి నూరుపాళ్లు క్రీస్తువలె ఉన్నట్టయితే, "వ్యక్తిత్వానికి సంబంధించిన" ఏ సమస్యయు సంఘాన్ని బాధించదు. ఏదియెలాగున్నా, సంఘ నాయకులందరు నరమాత్రులే గనుక పొరపాట్లు చేస్తారు. గనుక వారి బలహీనతలు, పొరపాట్లు, పాపాలు – కలతలను, అభిప్రాయభేదాలను కలిగిస్తాయి. ఈ క్రింది వాటిని సమస్యలు కలిగించే బలహీనతలుగా ఆలోచింపవచ్చు: మితిమించి సున్నితంగా ఉండడం; తగినంత స్థిరంగా చెప్పక పోవడం; దయలేకుండడం; క్షమించలేక పోవడం లేక గత పొరపాట్లను, తప్పులను మరచి పోలేక పోవడం; గొప్పవాడని పించుకోవాలని కోరడం; అసూయ, భౌతికవాదం.

సంఘ నాయకులలో ఉన్న వ్యక్తిగతమైన కష్టాలను బట్టి కొన్ని సమస్యలు ఉద్భవిస్తాయి.

అలాటి కష్టాలు ఒకరితో మరొకరికున్న సంబంధాలను బాధిస్తాయి, కడకు అవి సంఘాన్ని సహితం బాధిస్తాయి. ఉదాహరణకు, ఇంటివద్ద నా పరిస్థితి ఏమో, అది సంఘంతో నాకున్న సంబంధం మీద ప్రభావం చూపుతుంది. నేను సువార్తికుడును గాని, పెద్దలలో ఒకడుగా గాని ఉండి, నా భార్య రోగిష్టిగా ఉన్నట్లయితే ... లేక నేనే అనారోగ్యంగా ఉంటే ... లేక నా పిల్లలతో నేను సమస్య కలిగియుంటే ... లేదా డబ్బు సమస్యలుంటే; లేక శోధనతోగాని, దోషారోపణతోగాని సమస్యలుంటే ... యితరులతో సరిగా కలిసిపోవడం నాకు కష్టంగా ఉన్నట్టు కన్పిస్తుంది.

సువార్తికులు, పెద్దలు వ్యత్యాసమైనవారై యున్నందున కొన్ని సమస్యలు వాటికి సంబంధించి ఉంటాయి. యిలాటి "ఖాళీలు" వారిని వేరుచేయవచ్చు: (1) వయస్సు వ్యత్యాసం, (2) విద్యాబుద్ధులకు సంబంధించిన వ్యత్యాసం, లేక (3) నాగరికతల వ్యత్యాసం – సువార్తికుడు పట్టణంనుండి వచ్చిన వాడైయుండవచ్చు – వారైతే పల్లెవాసులై యుండవచ్చు.

కొన్ని సమస్యలు వ్యక్తిత్వాలకు, వ్యక్తిత్వపు తెగలకు సంబంధించినవైయుండవచ్చు. స్వభావాల్లోను, దృక్పథాలలోను, ప్రత్యుత్తరమిచ్చే లేక ప్రతిచర్యచేసే విధానాల్లోను, సర్దుకుపోయే పద్ధతులలోను, వగైరాల్లో వ్యక్తులు వ్యత్యాసంగా ఉంటారు. ఉదాహరణకు, ఒకనికి "Type A" వ్యక్తిత్వముండవచ్చు; రెండవ వానికి "Type B" వ్యక్తిత్వం ఉండవచ్చు. ఒకడు సిగ్గుపడేవాడుగా లేక రిజర్వ్‌డ్‌గా ఉండవచ్చు లేదా మరొకడు బోలా గుణంగలవాడై యుండవచ్చు. ఈలాటి వ్యక్తిత్వపు వ్యత్యాసాలు సమస్యలను కలిగించవచ్చు. అవి అలా కలిగించినప్పుడు, సువార్తికునికి పెద్దలకు మధ్య ఏర్పడే తేడాలు వారు నమ్మకమైన క్రైస్తవులా కాదా అనేదాని మీద ఆధారపడవు. ప్రజలు ఎందుకు వ్యత్యాసంగా ఉంటారనేది అతి ప్రాముఖ్యమయ్యింది కాదు. ప్రాముఖ్యమయ్యిందేమంటే– ప్రజలు వ్యత్యాసమైనవారు గనుక వారి వ్యత్యాసాలు సంఘర్షణలకు హేతువైయుండవచ్చుననేదే! సాధారణంగా, తమలాటి స్వభావము, వ్యక్తిత్వం ఉండేవారితో జనులు మంచిగా కలిసిపోతుంటారు.

*పరిష్కారం:* పొరపాట్లు, పాపాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకొనడానికి గాను, సంఘ నాయకులు ఒకరి బలహీనతలను ఒకరు అర్థంచేసికొనడానికిని, ఒకరి నొకరు క్షమించుకొనడానికిని నేర్చుకొంటూ, అదే తప్పులు తిరిగి చేయకుండునట్లు ఆత్మసంబంధంగా ఎదుగవలసి యుంటారు.

వ్యక్తిగత కష్టాలకు సంబంధించిన సమస్యల విషయంలోనైతే, అందరూ ఒకరి సమస్యలను మరొకరితో చెప్పుకొంటూ, ఒకరి సమస్యలను మరొకరు అర్థం చేసికొనేలా కోరుకొంటూ, చేయవలసిన దానిని చేయలేనప్పుడు ఒకరికొకరు క్షమించుకొంటూ, ఒకరికొకరు ఎక్కువైన సపోర్టు యిచ్చుకొంటూ సాగిపోవాలి.

పెద్దలకు సువార్తికునికి మధ్య బేక్‌గ్రౌండ్ వ్యత్యాసాలుగా నిలిచిన వాటికి యిక్కడ కొన్ని పరిష్కార మార్గాలు చూపబడ్డాయి: (1) మిషనెరీలకు వలెనే సువార్తికులు, కూడా అలాటి వ్యత్యాసాలను ఎలా నిర్వహించుకొంటూపోవాలో, తర్ఫీదు చేయబడాలి. (2) స్థానికులు, ప్రత్యేకంగా పెద్దలు, సువార్తికునిపట్ల దయగాను, అర్థం చేసికోగలవారుగాను మసలుకోవాలి.

వ్యక్తిత్వపు తెగల వ్యత్యాసాలకు సంబంధించిన సమస్యలకు, సంఘ నాయకులు: మంచిదేది, చెడ్డదేది; తటస్థమైనదేది అనే విషయాలను వేరుచేయడానికి ఆరంభించాలి. వారికి

ఎలాటి వ్యక్తిత్వపు జాతి లేక తెగవారైనా, సరియైనదానినే, వారు జరిగించువారై యుండాలి. వ్యక్తిత్వపు వ్యత్యాసమున్న వారిని వారు అర్థం చేసికోవాలి, వ్యత్యాసమైన వారి వ్యక్తిత్వంలోనే కొనసాగేలా వారిని విడిచిపెట్టాలి.

**అధికార పోరాటాలు**

*సమస్య:* సువార్తికుడు, పెద్దలనే వారి మధ్య ఏర్పడే అభిప్రాయభేదం, అది మరొక దుస్తులు ధరించి ప్రత్యక్షమైనా, అది కేవలం అధికారపోరాటమే. "ఇంతకు ఎవరు ఇన్‌చార్జిగా ఉండాలి?" అనే ప్రశ్నయే తరచుగా నాయకత్వపు పోరాటంలో రహస్యంగా దాగియుంటుంది.

*పరిష్కారం:* అధికార కాంక్ష, బలాధిక్యతలనేవి దేవుని రాజ్యమందలి నాయకత్వానికి చెందినవి కావని కేవలం గుర్తించితేనే సమస్య పరిష్కారమౌతుంది. సంఘంలో శిష్యుని యొక్క ప్రాథమిక ఉద్దేశం సేవచేయడమే (మత్తయి 20:20–28). అధికారం కొరకు ప్రయాసపడేవారు మారుమనస్సు పొందాలి. అధికార పిచ్చిగల సువార్తికునికి ప్రభువు సంఘంలోని ప్రసంగవేదిక దగ్గర స్థలంలేదు. అధికారపిచ్చిగల పెద్దలు దానిని బట్టి సంఘపు నాయకులై యుండే యోగ్యతను కోల్పోయారు.

## ముగింపు

సువార్తికులకు, పెద్దలకు మధ్య ఉత్పన్నమయ్యే అనేక సమస్యల సమాచారం ఏమి చెప్పుతుందంటే, కొన్ని మంచి సంబంధాలుగల సంతోషించే సువార్తికులు, లేక ప్రేమగల పెద్దలు ఉన్నట్టు చెప్పుతోంది. అయితే అది తప్పుడు తీర్మానమైయుంటుంది. అనేక సార్లు సువార్తికులు పెద్దలతో అనేక సంవత్సరాలు పని చేస్తారు. ఎక్కువ మంది సువార్తికులు బైబిలుకు నమ్మకంగా ఉండి, కష్టపడి పనిచేస్తూ, పెద్దలయొక్క దయను చూరగొని యుంటారు. పెద్దలలో అధిక సంఖ్యాకులు యోగ్యతలుగలవారై, మనస్సాక్షితోను, ఆలోచనతోను, సువార్తికుని యెడల అక్కరకలిగియుంటారు. అనేక సంఘటనలలో సువార్తికుడు, పెద్దలు ఏకీభవించి, ప్రభువు కోరినట్టు ఆయన సంఘాన్ని కట్టుతారు.

రెండవ సువార్త ప్రయాణంలో తిరిగి పౌలు యెరూషలేమునకు ప్రయాణం చేస్తూ ఉండగా, తనను మిలేతులో కలిసికొనడానికి – అతడు ఎఫెసునుండి పెద్దలను పిలిపించాడు – ఎఫెసులో పౌలు గతంలో 3 సం. పని చేశాడు – అక్కడ అతడు మరపురాని "వీడ్కోలు ప్రసగం" చేసి, దానిని ముగించిన తరువాత వారితో కూడా మోకరించి ప్రార్థించాడు.

వారందరు ఏడ్చి, అతని మీద పడి ముద్దు పెట్టుకొని, వారి ముఖము తాను యికనెన్నడు చూడనని పౌలు చెప్పినందుకు వారు బహుగా వేదన పడ్డారు. వారు అతని ఓడ ఎక్కించడానికి వచ్చారు (అపొ. 20:36–38). సువార్తికునికి పెద్దలకును మధ్య అలాటి సన్నిహితమైన సంబంధం కలిగియుండాలి.

# నాయకత్వం

“అధికారము నిన్ను నాయకునిగా చేయలేదు; (నాయకుడవయ్యేలా) అదినీకు ఒక అవకాశాన్ని ప్రసాదిస్తుంది.”

“ఇష్టపూర్వకంగా జనులు తన్ను వెంబడించేలా చేయగల సామర్థ్యం మీద నాయకత్వం ఆధారపడి యుంటుంది.”

“తాను ఎక్కడికి వెళ్లుతున్నాడో ఒక మంచి నాయకుడు ఎరిగియుండడం మాత్రమేగాక, యితర జనులను తనతో వచ్చేలా ప్రేరేపింపగలడు.”

“ఒకడు ఆజ్ఞలను పుచ్చుకోగలిగేవరకు ఆజ్ఞలు జారీచేయడానికి అతడు యోగ్యతగలవాడై యుండడు.”

“ఓ మంచి నాయకుడు తనయందు యితరులకు నమ్మిక కలిగించేలా ప్రేరేపిస్తాడు – ఒక గొప్పనాయకుడైతే తమయందు తమకే నమ్మిక కలిగియుండేలా ప్రేరేపిస్తాడు.”

“నీకు తెలియనిదానిని నీవు ఉపదేశింపలేవు.”

“కార్యమే సామర్థ్యానికి నిజమైన పరీక్ష.”

“రెండు రకాలైన మనుష్యులు ఎన్నడు విజయం సాధించలేరు: తనకు ఏమి చెప్పబడిందో దాన్ని చేయలేని వాడు ఒకడు; అతనికి చెప్పబడితేనే గాని చేయలేనివాడు వేరొకడు.”

“సఫలం చేయునట్టి ఉపదేశకులు మార్గాన్ని కనుగొంటారు; ఇతరులు సాకులను కనుగొంటారు.”

“నీవు వెళ్లగలిగిన దాని కంటే ఎక్కువైనదూరం నీవు యితరులను నడిపించలేవు.”

“అది ఎంత శ్రేష్ఠమయ్యిందిగా చేయబడగలదో అలాగు నీ పనిని జరిగించడం ద్వారా సమర్థతగల నిపుణుడవైయుందుము.”

---

సూచన

[1]పెద్దలు సువార్తికులకు మధ్య ఉండవలసిన బాంధవ్యాలకు ఏర్పడే సమస్యల యొక్క జాబితాకు నేను డేవిడ్‌రోపర్ గార్కి రుణపడియున్నాను. [2]Coy Roper, “Poor Little Me: I’m a Preacher,” *Firm Foundation* 83 (11 October 1966): 645 చూడు.